ఆకాశవాణి హైదరబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బంగాల్ లో రెండు శాసన సభా నియోజకవర్గాలలో 15 పోలింగ్ కేంద్రాల్లో ఈరోజు రీపోలింగ్ జరుగుతోంది.
2. పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలకు కేవలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులనే పరిశీలకులుగా నియమించాలన్న ఎన్నికల కమీషన్ నిర్ణయాన్ని పరిశీలించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.
3. 2027 జనగణనలో భాగంగా ఆరు రాష్ట్రాలలో మొదటి విడతలో క్షేత్ర స్థాయి వివరాల సేకరణ ప్రారంభమైంది.
4. IPL క్రికెట్ లో ఈరోజు చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తో తలపడుతుంది.

**WB REPOLLING**:

పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న రీ పోలింగ్‌లో మొదటి రెండు గంటల్లో 16 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. ఎన్నికల అక్రమాలు జరిగినట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో మగ్రాహత్ పశ్చిమలోని 11 బూత్‌లు, డైమండ్ హార్బర్‌లోని నాలుగు బూత్‌లలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రీపోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని, ఉదయం 9 గంటల సమయానికి 16.23 శాతం ఓటింగ్ నమోదైందని ఒక అధికారి తెలిపారు. ఇందులో మగ్రాహత్ పశ్చిమలో 16.68 శాతం, డైమండ్ హార్బర్‌లో 15.83 శాతం ఓటింగ్ నమోదైంది. ఇప్పటి వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగుతోందని, రెండు నియోజకవర్గాల నుంచి ఎక్కడా హింస లేదా అశాంతికి సంబంధించిన నివేదికలు అందలేదని సదరు అధికారి పేర్కొన్నారు. వాస్తవానికి ఈ నియోజకవర్గాల్లో ఏప్రిల్ 29న రాష్ట్ర ఎన్నికల రెండో దశలో ఓటింగ్ జరిగింది. ముందెన్నడూ లేని

విధంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఏప్రిల్ 23   ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. వీటికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది.

NSD

**SC TMC-EC**:

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే కౌంటింగ్ సూపర్‌వైజర్లుగా నియమించాలన్న నిర్ణయంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించింది. ఇది తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బగా పరిణమించింది. విచారణ సందర్భంగా జస్టిస్ బాగ్చీ మాట్లాడుతూ, అధికారుల ఎంపిక అనేది ఎన్నికల సంఘం ఇష్టమని, ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఏజెంట్లు, సూపర్‌వైజర్లు, అబ్జర్వర్లు ఉంటారని, అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఆందోళన ఎందుకని ప్రశ్నించారు. రిటర్నింగ్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని, ఇతర అధికారులను నియమించే బాధ్యత వారిదేనని కమిషన్ తరపు న్యాయవాది వివరించారు. పారదర్శకత కోసం సిసిటివి ఫుటేజీని భద్రపరచాలని సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ కోరగా, ఆ ఫుటేజీని 45 రోజుల పాటు భద్రపరుస్తామని కమిషన్ కోర్టుకు తెలిపింది. ఎన్నికల సంఘం సర్క్యులర్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సుప్రీంకోర్టు తన తుది ఉత్తర్వుల్లో పునరుద్ఘాటించింది. 294 మంది సభ్యుల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఏప్రిల్ 23   ఏప్రిల్ 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరిగింది, మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.  పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు కోసం కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని నియమిస్తూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విషయంలో ఇకపై ఎలాంటి ఉత్తర్వులు అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి బదులుగా కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను కౌంటింగ్ సూపర్‌వైజర్లుగా, అసిస్టెంట్‌లుగా నియమించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయంలో ఎలాంటి చట్టవిరుద్ధత లేదని కలకత్తా హైకోర్టు పేర్కొంది.

NSD

**CENSUS 2027:**

జనాభా గణన 2027 మొదటి దశలో భాగంగా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, చండీగఢ్,

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఇళ్ల జాబితా నమోదు గృహ గణన క్షేత్రస్థాయి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నేటిపై చేసిన 15 రోజుల 'స్వయం గణన' గడువు ముగియడంతో ఈ ప్రక్రియ మొదలైంది. ఈ కసరత్తు 2026 మే 30 వరకు కొనసాగుతుందని, ఈ సమయంలో శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు డేటా సేకరణ కోసం ఇంటింటికీ తిరుగుతారని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. మరోవైపు, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రాజస్థాన్, మహారాష్ట్ర, మేఘాలయ, జార్ఖండ్‌లలో జనాభా గణన 2027 కింద 'స్వయం గణన' సౌకర్యం ప్రారంభమైంది. ఈ ఆన్‌లైన్ సదుపాయం మే 15 వరకు అందుబాటులో ఉంటుంది. ఆ తర్వాత, ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మే 16 నుండి జూన్ 14 వరకు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల జాబితాను నమోదు చేసే కార్యక్రమం జరుగుతుంది.

NSD

**OM BIRLA- PARL COMMITTEES:**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 2026-27 సంవత్సరానికి గాను నాలుగు పార్లమెంటరీ కమిటీలను పునర్వ్యవస్థీకరించారు. దిగువ సభకు చెందిన 30 మంది సభ్యులతో కూడిన అంచనాల కమిటీ అధ్యక్షుడిగా లోక్‌సభ బిజెపి ఎంపీ డాక్టర్ సంజయ్ జైస్వాల్ నియమితులయ్యారు. లోక్‌సభ నుండి 15 మంది, రాజ్యసభ నుండి 7 మంది సభ్యులతో కూడిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీకి బిజెపి ఎంపీ బైజయంత్ పాండా నాయకత్వం వహిస్తారు. అలాగే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడిగా లోక్‌సభ కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్‌ను స్పీకర్ నియమించారు; ఈ కమిటీలో లోక్‌సభ నుండి 15 మంది రాజ్యసభ నుండి 7 మంది సభ్యులు ఉంటారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీకి లోక్‌సభ బిజెపి ఎంపీ ఫగ్గన్ సింగ్ కులస్తే నేతృత్వం వహిస్తారు. ఇందులో లోక్‌సభ నుండి 20 మంది, రాజ్యసభ నుండి 10 మంది సభ్యులు ఉంటారు. ఈ కమిటీల పదవీ కాలం ఈ నెల 1వ తేదీ నుండి వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు ఉంటుంది.

NSD

**HARDEEP SINGH PURI**

ప్రపంచ ఇంధన సంక్షోభ సమయంలో ఇంధన భద్రతను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి వనరులను గతంలో ఉన్న 27 దేశాల నుండి 41 దేశాలకు విస్తరించినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. దక్షిణ గుజరాత్‌లో

జరిగిన 'వైబ్రెంట్ గుజరాత్ రీజినల్ కాన్ఫరెన్స్'లో ఆయన మాట్లాడుతూ... ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో దీర్ఘకాలిక ప్రణాళికలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తిని పెంచడంపై మంత్రి మాట్లాడుతూ... రిఫైనరీలలో LPG దిగుబడిని గరిష్టీకరించడానికి ఆదేశాలు జారీ చేశామని, దీని ఫలితంగా దేశీయ ఉత్పత్తి 60 శాతం పెరిగిందని వెల్లడించారు.

NSD

**GOVT-WEST ASIA:**

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఇంధన సరఫరా, సముద్రయాన కార్యకలాపాలను సులభతరం చేయడానికి భారతీయ పౌరులకు అవసరమైన తోడ్పాటును అందించడానికి అన్ని ముందస్తు జాగ్రత్తలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది. చమురు ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలుపుతూ, దేశ వ్యాప్తంగా LPG అక్రమ నిల్వలు నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి అమలు చర్యలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా 2,300 కంటే ఎక్కువ దాడులు నిర్వహించినట్లు పేర్కొంది.

NSD

**RBI-2000 BANK NOTES:**

2 వేల రూపాయల నోట్ల ఉపసంహరణను ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత, చలామణిలో ఉన్న అటువంటి నోట్లలో 98.47 శాతం తిరిగి వచ్చాయని భారత రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. తన కరెన్సీ నిర్వహణ ప్రక్రియలో భాగంగా మే 19, 2023న 2,000 రూపాయల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. ఆ సమయంలో చలామణిలో ఉన్న ఈ నోట్ల మొత్తం విలువ 3.56 లక్షల కోట్లుగా ఉండేది. తాజా గణాంకాల ప్రకారం, ఏప్రిల్ 30, 2026 నాటికి ఈ విలువ భారీగా తగ్గి 5,451 కోట్లకు చేరుకుంది.

NSD

**UKD-ADI KAILASH YATRA:**

ఉత్తరాఖండ్‌లోని పితౌరాగఢ్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఆది కైలాస్  ఓం పర్వత్ యాత్ర ఈరోజు ప్రారంభమైంది. 350 మందికి పైగా భక్తులతో కూడిన మొదటి బృందం ధార్చుల నుండి ఈ ఎత్తైన పుణ్యక్షేత్రాలకు బయలుదేరింది. దేశవ్యాప్తంగా వచ్చిన యాత్రికులతో కూడిన వాహనాల కాన్వాయ్‌ను సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆశిష్ జోషి జెండా ఊపి ప్రారంభించారు.

NSD

**IPL-CRICKET:**

ఐపీఎల్ క్రికెట్‌లో, జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ (DC) ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈరోజు చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్  ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**TAPAN** **DP-I** **02.05.2026**

**WB REPOLLING**

Over 16 per cent voter turnout was recorded in the first two hours of repolling in 15 booths across two assembly constituencies in West Bengal's South 24 Parganas district. Polling is underway in 11 booths of Magrahat Paschim and four booths of Diamond Harbour, where the Election Commission of India ordered repoll following reports of electoral malpractices. An official said voting began at 7 AM and will continue till 6 PM. By 9 AM, voter turnout stood at 16.23 percent. Magrahat Paschim recorded 16.68 per cent turnout, while Diamond Harbour reported 15.83 per cent. The official said, polling has been peaceful so far, with no reports of violence or unrest from either constituency. Voting in these constituencies was earlier held during the second phase of the state elections on April 29. The West Bengal assembly elections were held in two phases, April 23 and April 29, amid unprecedented security arrangements. Counting of votes will take place on May 4.

**<><><>RR/PTI/1152 Hrs**

**TAPAN** **DP-I** **02.05.2026**

**SC TMC-EC**

The Supreme Court of India today said that no further order was required on the plea filed by the All India Trinamool Congress challenging the dismissal of its petition by the Calcutta High Court. The petition was against a circular issued by the Election Commission of India on deployment of central government personnel for vote counting in West Bengal. A special bench of Justices P. S. Narasimha and Joymalya Bagchi observed that the Election Commission is empowered to choose counting personnel, and its April 13 circular cannot be termed incorrect. The Election Commission told the court that the circular clearly provides for a mix of central and state government employees. It said the apprehension of the Trinamool Congress regarding any wrongdoing is misplaced and assured that the circular will be implemented in letter and spirit. The bench, which held a special sitting, said the Commission can also choose counting personnel from a single pool,

including central government staff, and its circular cannot be faulted. Polling for the 294 member West Bengal Assembly was held in two phases on April 23 and April 29. Counting of votes will take place on May 4. Earlier, the Calcutta High Court had dismissed the TMC's petition, stating that there was no illegality in the Election Commission's decision to appoint counting supervisors and assistants from central government and Public Sector Undertaking employees instead of state government staff.

**<><><> RR/PTI/1147 Hrs**

**SJ MP-I 02.05.2025**

**CENSUS 2027**

Field operations for Houselisting and Housing Census (HLO), under Phase 1 of Census 2027, have commenced in Andhra Pradesh, Arunachal Pradesh, Haryana, Chandigarh, Madhya Pradesh and Chhattisgarh. This follows the completion of the notified 15-day Self-Enumeration period in these States and Union Territories. Ministry of Home Affairs said that the exercise will continue till May 30, 2026, during which trained Enumerators will undertake house-to-house visits for data collection. Meanwhile, Self-Enumeration facility under Census 2027 has also commenced in Municipal Corporation of Delhi area, Rajasthan, Maharashtra, Meghalaya and Jharkhand. The online facility will remain available till 15th of May, after which corresponding house-to-house Houselisting Operations in these States and UTs will be conducted between May 16th to June 14th. Further, in Bihar, the notified fifteen-day Self-Enumeration period is concluding today, and house-to-house field operations will commence from tomorrow, and continue till the 31st of May.

The Self-Enumeration facility, introduced for the first time in Census 2027, has received an encouraging response from the public. As part of the digital approach adopted for Census 2027, so far around 82 lakh households have successfully availed the facility through the official portal se.census.gov.in. The initiative marks a significant milestone in digitising Census operations and has been widely appreciated for offering flexibility, convenience and ease of participation.

**<><>CB/ANUPAM/RISHU/0448 HRS**

**TAPAN DP-1 02/05/2026**

**OM BIRLA- PARL COMMITTEES**

Lok Sabha Speaker Om Birla has reconstituted four Parliamentary Committees for the year 2026-27. Lok Sabha BJP MP Dr Snajay Jaiswal has been appointed as the Chairperson of the Committee of Estimates comprising 30 members of the Lower House. The Committee on Public Undertakings comprising

15 members from Lok Sabha and 7 from Rajya Sabha will be headed by BJP MP Baijayant Panda. Mr Birla has appointed Congress MP from Lok Sabha, K C Venugopal as the Chairperson of the Public Accounts Committee. It includes 15 members from Lok Sabha and 7 members from Rajya Sabha. While the Committee on the Welfare of Scheduled Castes and Scheduled Tribes will be headed by Lok Sabha BJP MP Faggan Singh Kulaste. It comprised of 20 members from Lok Sabha and 10 from Rajya Sabha. The term of these Committees will be from 1st of this month to 30th of April next year.

**<><> Anand/ 1150 HRS**

Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri has said India expanded its crude oil sourcing base to 41 countries from 27 earlier, as part of efforts to strengthen energy security during the global energy crisis. While speaking at the Vibrant Gujarat Regional Conference in South Gujarat, he said long-term planning played a key role in managing the crisis. On boosting domestic production, the Minister said, orders were issued to maximise LPG yield at refineries, and the domestic production has been increased by 60 percent.

**[S/B - HARDEEP SINGH PURI- 39 SECS]**

**RBI-2000 BANK NOTES:**

The Reserve Bank of India has said that 98.47 per cent of the 2,000 rupees denomination banknotes in circulation have been returned, nearly three years after it announced their withdrawal. The central bank had declared the withdrawal of Rs 2,000 notes from circulation on May 19, 2023, as part of its currency management exercise. At that time, the total value of such notes in circulation stood at 3.56 lakh crore rupees. According to the latest data, this figure has now sharply declined to 5,451 crore rupees as of April 30, 2026.

**UKD-ADI KAILASH YATRA:**

In Uttarakhand, the pilgrimage to Adi Kailash and Om Parvat commenced in the border region of Pithoragarh district today as the first batch of over 350 devotees left Dharchula for the high-altitude shrines. Sub-divisional Magistrate Ashish Joshi flagged off the convoy of vehicles carrying pilgrims from across the country.

**IPL-CRICKET:**

In IPL Cricket, Delhi Capitals (DC) defeated Rajasthan Royals by seven wickets at Sawai Mansingh Stadium in Jaipur last night. Today, Chennai Super Kings will take on Mumbai Indians at MA Chidambaram Stadium, Chennai. The match will begin at 07.30 PM.